జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 11 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి హాజరైన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి)** వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వేంసూర్ రోడ్లో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఆమె వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వీరనారి,ఉద్యమమే ఊపిరిగా,పేదల అభివృద్ధి ధ్యేయంగా, వెట్టి చాకిరి విముక్తి నుండి పారద్రోలి, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీరశాలి మన చాకలి ఐలమ్మ ని అన్నారు. ఆమె ఆశయాలు సాధనకు నేటి యువత అడుగులు

మిగతా 2 లో...



# జిల్లాలో అభివృద్ధి పనులు
# వేగవంతంగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ మెడికల్ కళాశాల సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- మెరుగైన వనరుల ఏర్పాటుతో ఖమ్మం నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు
- అత్యాధునిక వసతులతో సుమారు 21ఎకరాలలో ఖమ్మం యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం
- ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, యంగ్ ఇండియా స్కూల్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని,అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం అర్బన్ పరిధిలోని బల్లెపల్లిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల భవనం, మెడికల్ కళాశాల విద్యార్థుల (బాలబాలికలు), ప్రొఫెసర్ల వసతి గృహాలు, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాలలో కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానం రోడ్డులు, ప్రహారీ గోడ, ప్రధాన రహదారిలో అర్చీ ఏర్పాటు ను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,

మిగతా 2 లో...



## పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ

◆ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని,అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం,సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి

మిగతా 2 లో...

## పారదర్శకంగా గ్రామ పరిపాలనా అధికారుల కౌన్సిలింగ్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ లు
- పోస్టింగ్ ల నిమిత్తం గ్రామ పరిపాలనా అధికారులకు చేపట్టిన కౌన్సిలింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక పైరవీలకు, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా

మిగతా 2 లో...

## శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది

- గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న 79 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతంగా చికిత్స అందించిన యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది (గ్రేడ్ IV MMRC), పొడి దగ్గు, శరీర నొప్పులు మరియు కరోనరీ ఆర్టరీ వ్యాధి, డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2, రక్తపోటు మరియు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో అడ్మిట్ అయిన 79 ఏళ్ల మహిళ శ్రీమతి జానికమ్మ మేదరపుకు యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం

మిగతా 2 లో...

# సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మధిర నియోజకవర్గం లోని 5 మండలాల్లో పైలెట్ ప్రజావాణి అమలుకు చర్యలు
- మండల స్థాయిలో ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు స్వీకరణ
- ప్రతి దరఖాస్తుకు తీసుకున్న చర్యలపై 30 రోజులలో రిపోర్ట్ అందించాలి
- ప్రతి నెల మండల స్థాయిలో పైలెట్ ప్రజావాణి దరఖాస్తులపై పబ్లిక్ హియరింగ్
- మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక టి.టి.డి.సి. మీటింగ్ హాల్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చేపట్టనున్న పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై బుధవారం అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన పైలెట్ ప్రజావాణి కార్యక్రమం తరహాలో మధిర నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు.పైలెట్ ప్రజావాణి కార్యక్రమం అమలులో అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సానుకూలంగా ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, మనం చేయలేని దరఖాస్తులకు తప్పనిసరిగా కారణాలు తెలియజేస్తూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలోనే ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఐ.ఫ్.సి. (ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్) ద్వారా దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి కార్యక్రమం క్రింద మండల కేంద్రంలోని ఐ.ఎఫ్.సి. సెంటర్ లో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి రశీదు అందించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా కూడా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఐఎఫ్సి సెంటర్ ద్వారా దరఖాస్తుల స్థితిగతులను కూడా తెలుసుకోవచ్చని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్టేటస్ సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు సంబంధిత అధికారులకు పైలెట్ ఐటీ సిస్టం ద్వారా చేరుతాయని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల స్థితిగతులపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే సంబంధిత అధికారులు సమాధానం చెబుతారని, మండల స్థాయి అధికారులంతా పబ్లిక్ హియరింగ్ కు హాజరు అవుతారని తెలిపారు.పైలట్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అధికారులు 30 రోజులలో రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, ఎస్.ఓ.పి.లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సఫర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, మధిర నియోజకవర్గ 5 మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కరీనా, శ్రీహర్ష, అఖిల్ సూర్య, రైతు స్వరాజ్య వేదిక,కిసాన్ మిత్ర, ఏఎస్ డిఎస్, జాగృతి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మరమ్మతులు చేయాలని సిపిఎం నిరసన



**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఇల్లందు ఖమ్మం ప్రధాన రోడ్డులో గల గాంధీనగర్ గేటు వద్ద, కొమ్ముగూడెం నుంచి గాంధీనగర్ ప్రధాన రహదారిపై పడిన గుంత ల వలన రహదారిపై వెళ్లే ప్రయాణికులు వాహనాలు అనేక ఇబ్బందులు పడుచున్నారు, ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకు వెంటనే గుంతలు పూడ్చాలని మరమ్మతులు చేయాలని సిపిఎం గాంధీనగర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చెశారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ గేటు వద్ద జరిగిన నిరసనను ఉద్దేశించి సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర మాట్లాడుతూ కొమ్ముగూడెం నుంచి గాంధీ నగర్ వరకు ఇల్లెందు ప్రధాన రహదారి జల్లెడలా మారి మోకాలులోతు గుంతలు పడి ప్రమాదాలకు కారణమవుతున్నదని వాహనాలు నడపడం డ్రైవర్లకు కత్తి మీద సాముగా మారిందని ఈ రహదారి ప్రయాణికులకు నరకాన్ని తలపిస్తున్నదని, ఇంత జరుగుతున్న ప్రభుత్వం కనీసం మరమ్మతులు చేయడం లేదు. ఈ రోడ్డు సమస్యను ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాలు చేస్తామని కే నరేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు కేశగాని ఉపేందర్, సీనియర్ నాయకులు కేశగాని రామ్మూర్తి, ఈసాల పగడయ్య, ఎజు రత్నం, రాగూరి రమేష్, ఎండి ఇస్మాయిల్, కే నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ వర్ధంతి



**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఏ. రమేష్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై,రజాకార్లపై తిరుగుబాటు చేసిన ఐలమ్మ వీరవనితని, తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ గొప్ప నాయకురాలని ఆయన కొనిఆడారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ పి. కృష్ణయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** సైబర్ నేరాలు, బాలల సంరక్షణ, పోక్స్ వంటి చట్టాలపై విద్యార్థులకు సింగరేణి సిఐబి తిరుపతిరెడ్డి ఎస్సె బి గోపిల ఆధ్వర్యంలో అవగాహన. కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామంలో గల ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో బుధవారం సైబర్ నేరాలు, బాలల రక్షణ, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ వంటి తదితర అంశాలపై కారేపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ తిరుపతి రెడ్డి, ఎస్సె బి గోపి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్స్ బాధితులుగా మారకూడదని, సైబర్ చట్టంపై అవగాహన పెంచుకోవాలని, సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని సూచించారు. పోక్సో చట్టం గురించి వివరించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.అదే విధంగా ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిన మహానుభావులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ హరీష్ కుమార్, ఉపాధ్యాయులు రాజిత్ కుమార్, సౌరభ్, సెంథిల్ నాథన్, భాగ్యశ్రీ, అజయ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## పిడుగు పడి యువకుడు మృతి



**సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి):** పిడుగు పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాకల గూడెం పంచాయతీలో గల సత్యనారాయణపురంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధారావత్ మహేష్ (32) గేదెలను మేపేందుకు వెళ్ళగా పిడుగు పడటంతో ఆపస్మారక స్థితిలోకి వెళ్ళినాడు. చుట్టుపక్కల వారు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినారు. గతంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చురుకుగా పనిచేసే యువకుడిగా, అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి అకస్మాత్తుగా మరణించడంతో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ చరవాణిలో సంతాపం వ్యక్తం చేశారు. మంచి మనసున్న వ్యక్తి మరణించడంతో, సత్యనారాయణపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## షాహినా కలెక్షన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని చింతలపాటి రోడ్డు నందు ఓ జర్నలిస్ట్ ఏర్పాటు చేసుకున్న షాహినా కలక్షన్స్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాపార రిత్యా అభివృద్ధి చెందాలని, కు టుంబం అభివృద్ధిలో ముందు ఉండాలి అంటే,చేదోడుగా వాదోడుగా ఉండాలంటే ఏదో ఒక వ్యాపారంలో స్థిరపడాలని కోరినారు. మంచి క్వాలిటీ బట్టలను ప్రజలకు అందించి,మంచి పేరు తెచ్చుకోవాలని మున్నీరు కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనం ద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కమల్ పాషా, యూనిస్,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గఫార్, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## చిట్యాల ఐలమ్మ వర్ధంతికి ఘన నివాళులు అర్పించిన ఖమ్మం ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో బీసీ సంక్షేమ అధికారి జ్యోతి మేడం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ పాల్గొన్న కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండి ప్రోలు రామమూర్తి చాకలి ఐలమ్మ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద వర్గాల కోసం దొరలపై పెత్తందారులపై పోరాడి ఎదురొడ్డి రైతుల పక్షాన నిలబడ్డ చిట్యాల ఐలమ్మ పోరాటాలు అమోఘమని వారి ఆశయసాధనలో మనం కూడా బహుజన అందరం ఐక్యంగా ఉండి మన హక్కుల కోసం మనం పోరాడదాం అని అన్నారు ఖమ్మం జిల్లాలో గత ప్రభుత్వం బైపాస్ రోడ్ లో సుమారు ఎకరం ప్లేసు లో బీసీ భవనము నిర్మించారు ఇంటీరియర్ వర్కులు మిగిలిపోయాయి ఒక కోటి రూపాయలు ప్రభుత్వం కేటాయించి లోపల ఏసి మిషన్స్ కుర్చీలు సామాగ్రిలు కలర్స్ మిగతాయాన్ని కంప్లీట్ చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా బీసీ భవనం ఊసే ఎత్తటం లేదు బీసీల కోసం ఒక కోటి రూపాయలు తీసుకొచ్చి బీసీ భవనం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో సాకలి ఎస్సీ సాధన సమితి అధ్యక్షులు కొత్తకొండ శ్రీ లక్ష్మి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు తదితర బీసీ కుల సంఘాలు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పార్ట్ టైం అధ్యాపకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని మంత్రి అడ్లూరికి వినతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక రాష్ట్రవ్యాప్తంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో పనిచేయుచున్న గిరిజన గురుకుల పార్ట్ టైం అధ్యాపకులు గత ఐదు నెలలుగా జీతాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు ఇదే విషయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల పార్ట్ టైం ఆధ్యాపకులు ప్రజాభవన్లో సంబంధిత శాఖ అధికారులకు విషయాన్ని తెలియజేయగా, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ జి చిన్నారెడ్డి స్పందించి సచివాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణరావు దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర సచివాలయం మంత్రి ఛాంబర్ లో సమావేశపర్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ అరకొర జీతాలతో కొన్ని సంవత్సరాలుగా ఐఐటి నీట్ బోధనలో ఉన్న తాము గిరిజన పేద విద్యార్థులకు కార్పొరేట్ కి ధీటుగా నీట్ సీట్లు ఐఐటి సీట్లు అన్ని పరీక్షలలో ఉత్తమ ఫలితాలు అందించామని మంత్రికి తెలిపి,జీతాలు విషయం హెడ్ ఆఫీస్ లో ఉన్న ఉన్నతాధికారులకు అడుగగా రెన్యువల్ ఆర్డర్స్ రాలేదని ఫైనాన్స్ అప్రూవల్ కాలేదని కారణాలు చెబుతూ గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా మభ్యపెడుతున్నారని, జీతాలు లేకుండా పస్తులతో పాఠాలు బోధించడం కుటుంబాలను గడపడం సమస్యగా మారిందని తమ గోడును వెళ్ళబోసుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యను వారం రోజుల్లో పరిష్కరించి జీతాలు అందేలా చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల పార్ట్ టైం అధ్యాపకులు శివశంకరాచారి,సత్యనారాయణ,ఓం ప్రకాష్,అశోక్ , నాగరాజు దంతెనపల్లి,బాలరాజు, విజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగాస్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా,జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ రహీంతో కలిసి ఖమ్మం పట్టణంలోని గట్టయ్య సెంటర్లో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా మాట్లాడుతూ,స్పందన ఈద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు ఆత్మహత్య నివారణ పై రెండు తెలుగు రాష్ట్రాలలో పలు అవగాహన సదస్సులు విస్తృత ప్రచారాలు చేస్తూ ఆత్మహత్య నివారణ పై అనేక డాక్యుమెంట్లను రూపొందించి ఫౌండేషన్ ముందుకు వెళుతుందని, వారి కృషి అభినందనీయమని, అదేవిధంగా ఆత్మహత్యల నివారణ, జీవన విలువ, ఆశతో ముందుకు సాగడం,సానుకూల ఆలోచన వంటి విషయాలపై ఉపదేశం చేశా రు.చిన్న చిన్న విషయాలకు ఎందరో ప్రాణాలు తీసుకుంటున్నారని,మన సమాజంలో పెరుగుతున్న ఆత్మహత్య ధోరణిని అవగాహన ద్వారా నివారించాలని, అన్నారు.ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. ఆత్మహత్య అనేది సమస్యకు మార్గం కాదని,అది ఆశను కోల్పోవడమేనని,పేర్కొన్నారు.నిరాశలో కాకుం డా,ధైర్యంగా ముందుకు సాగాలని,అవసరమైతే తల్లిదండ్రులు,గురువులు, స్నేహితుల సహాయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు జాషువా పవన్, సునీల్ రాజేష్,అంజిరెడ్డి,సుధాకర్ పాల్గొన్నారు.

## వెంకట్యా తండాలో లోహిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

- ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలునాయక్ కు పలువురు అభినందనలు.



**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని వెంకట్యా తండా రెండో వార్డులో బుధవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.దొంగతనాలు, గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లోహిత శ్రీ ఫౌండేషన్ వెంకట్యా తండా ప్రజలకు భరోసా కల్పించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బానోత్ బాలు నాయక్ రూ.20వేలు సొంతంగా ఖర్చు చేసి తండా రెండో వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బాలు నాయక్ మాట్లాడుతూ తండాలో ఎటువంటి సంఘటనలు జరిగిన సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బాలు నాయక్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూక్య రామ్ సింగ్, బానోత్ సెట్రామ్, భుక్య బావుసింగ్ గుగులోత్ బాలాజీ, భూక్య బిచ్చు, బానోత్ ప్రేమ్ కుమార్, ఆంగోత్ శివ, బానోత్ ఇంద్రజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన పామాయిల్ డివిజన్ ఆఫీసర్ నాయు డు రాధాకృష్ణ వారి మాతృమూర్తి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం ఆమె దశదినకర్మ కావడంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని నాయుడు రాధాకృష్ణకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కందిమల్ల కృష్ణారావు, బజ్జూరి నాగేశ్వరరావు,కందిమల్ల ప్రసాద్,మారగాని నాగేశ్వరరావు, నరసింహారావు,యూత్ సభ్యులు,నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి



**కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అగ్గి బరాట కామ్రేడ్ ఐలమ్మని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర కొనియాడారు. సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ నగర్లో ఐలమ్మ వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ నైజాముకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారత దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని అన్నారు. బూర్జువా, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలకు స్ఫూర్తినిచ్చిన పోరాటం ఐలమ్మదని అందుకే ఆమె జీవితం ధన్యమని కే నరేంద్ర తెలిపారు. ప్రజలను చైతన్య పరిచి ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలపై పోరాడటమే ఆయిలమ్మకు ఇచ్చే నిజమైన ఇవ్వాలి అని నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, మండల కమిటీ సభ్యులు ఎం ఏకాంబరం, సీనియర్ నాయకులు కే రామ్మూర్తి, ఎజు రత్నం, రాకూరి, రమేష్, కే నీలిమ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పేద విద్యార్థిని చదువుకు భాగం ఫౌండేషన్ ఆర్థిక భరోసా

**బోనకల్,సెప్టెంబర్ 10,(ప్రజాజ్యోతి):** చదువుల్లో రాణిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో భాగం సేవా ఫౌండేషన్ ఒక అడుగు ముందే ఉంటుంది. ఫౌండేషన్ సేవలను కొనసాగిస్తూ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సిహెచ్ పూజిత కి బుధవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ రూ. 10 వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. తల్లిదండ్రులు లేని పూజిత అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటూ, ఇంటి పనుల్లో చేదోడువాదోడుగా ఉంటూనే క్రమశిక్షణతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో పట్టుదలతో ఉన్నతమైన చదువులతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఏకాగ్రత, అంకితభావంతో చదివితే లక్ష్యాలను సాధించడం కష్టమేమీ కాదన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెంది చదువులపై మక్కువ చూపే విద్యార్థులకు భాగం సేవ ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మట్టి తవ్వకాలపై రెవిన్యూ అధికారుల కొరడా



**బోనకల్, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలపై రెవిన్యూ అధికారులు కొరడా ఝూలిపించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలను సాగిస్తున్న టాక్టర్లును రెవిన్యూ ఇన్స్పెక్టర్ జంగంగూడెం మైథిలి కార్యాలయ సిబ్బందితో కలిసి తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మద్దెల రమాదేవి మాట్లాడుతూ చెరువుల నుంచి బావుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రిజ్ అందజేత



**తల్లాడ(వైరా), సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** వైరాలోని గతంలో ఉన్న కెవిసీఎం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎం జె పి టి బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు బుధవారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినల అవసర నిమిత్తం ఫ్రిజ్ ను ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. మురళీకృష్ణ వివరిస్తూ స్థానిక తహసీల్దార్, ప్రిన్సిపాల్ రాధిక సంప్రదించారని వారి పిలుపుమేరకు పాఠశాల పరిసరాలను గదులను చదువు ఫ్యాకల్టీ విషయాలను అడిగి తెలుసుకుని ఈ పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. 400 మంది ఉన్న విద్యార్థినుల కోసం ముఖ్యంగా వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ కావాలని అదేవిధంగా పాలు పెరుగు ఉంచడానికి ముందుగా ఫ్రిజ్ అవసరమని వారు తెలిపారు. వారు అడిగిన వెంటనే ముందుగా ఫ్రిజ్ ను ఉంద్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల కుమారుడు అజయ్ బాబు పుట్టినరోజు సందర్భంగా అందించామని తెలిపారు. అడిగిన వెంటనే లయన్స్ క్లబ్ ప్రముఖులైన డాక్టర్ కాప మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు ఉం ద్రు శ్యాం బాబు సదుపాయాలు కల్పిస్తాన హామీ ఇచ్చినందుకు వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ క్లబ్ అధ్యక్షులు వైబుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం లేఔట్ అనుమతులు జారీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం నగరంలో లేఔట్ అనుమతుల జారీ అంశంలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తుల ప్రాంతాలను సాంకేతికతను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ గతంలో అక్కడ ఏమైనా నీటి వనరులు ఉన్నాయా వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లేఔట్ అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు.చివరి నిమిషంలో నాలా కన్వర్షన్ సంబంధించి ఫీజు చెల్లింపులు చేసి సమావేశానికి తీసుకుని వచ్చిన ప్రతిపాదనలు మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో అన్ని నిబంధనలు పాటిస్తున్నారో లేదో గమనించాలని కలెక్టర్ అన్నారు.లేఔట్ లో అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.లేఔట్ లో స్ట్రీట్ లైట్స్, సీవరేజి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి సరఫరా విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండాలని అన్నారు.లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని,నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని,మనం జారీ చేసిన అనుమతులలోని నిబంధనలు అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా రెగ్యులర్ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ కమిటీ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సుడా సిపిఓ., పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఈఈ తానేశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్లు ఖమ్మం అర్బన్ సైదులు, ఖమ్మం రూరల్ రాంప్రసాద్, రఘునాథ పాలెం శ్వేత, ఇరిగేషన్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో దళిత విజయోత్సవ సభ

- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో దళిత విజయోత్సవ సభను నిర్వహించినారు, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాయడానికి ప్రధాన కారణం జిల్లా అని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాళ్ళ కష్టం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అనుభవిస్తున్నామని సందర్భంగా తెలియజేస్తున్నాను రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్సీ రిజల్ట్ చేయబడిన స్థానాల్లో మీరందరూ కష్టపడే గెలిచే విధంగా నేనెప్పుడూ మీ అందరికీ అండ దండలుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ వార్డ్ నెంబర్లు ను గెలిపించుకునే బాధ్యత దళితుల ముఖ్యంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి దళిత బిడ్డకు అనేక అవకాశాలు కల్పిస్తానని గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేస్తే ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎస్సీలకు అండగా ఉండడానికి మళ్లీ ఎస్సీ ఎస్టీ సత్యాన్ని పునః ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కృష వాళ్ళని ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ ప్రాణం పోసుకుందని సందర్భంగా తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లాలో నికార్సైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత నేను తీసుకొంటానని ఈ సందర్భంగా తెలియజేసినారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దళిత విజయోత్సవ సభ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పరితపిస్తారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతారని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను కాపాడుకునే బాధ్యత నాపై ఉన్నదని ఈ జిల్లా సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి జిల్లా మంత్రివర్గానికి జిల్లా నాయకత్వానికి తెలియపరచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నేను కూడా తీసుకుంటానని అదేవిధంగా ఈ జిల్లాలో దళిత సామాజిక వర్గానికి పెద్ద ఎత్తున నాయకత్వాన్ని తయారు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని దళితులు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగా ఉంటారని నాయకులకు తయారుచేసి ఈ రాష్ట్రానికి ప్రజాప్రతిని అందించడంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను నేను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో 35 ఏళ్లుగా సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నాను అలాంటి నాయకుడు దగ్గర నేను పని చేయడం నాకు చాలా గర్వకారణంగా ఉందని గతంలో ఒకసారి బట్టి విక్రమార్క మనం ఎమ్మెల్యే అయిన మంత్రి అయిన ముఖ్యమంత్రి అయిన ప్రజల ఆగస్టు వరకు ప్రజా అభివృద్ధి మేరకు రాజకీయాలు చేయాలి తప్పితే వ్యక్తుల కోసం వ్యక్తి అభివృద్ధి కోసం పనిచేయకూడదు ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టసభల్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయని తెలుసుకొని చట్టసభల్లో చర్చించి న్యాయం జరిగే విధంగా విక్రమార్క నాయకత్వం కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.సమావేశ అనంతరం మొట్ట మొదటిసారి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ను జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా లోని ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు,నాయకులని ఘనంగా సన్మానించినారు.అనంతరం రాయిబరేలిలో లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ గారిపై బిజెపి గూండాల దాడిని ఖండిస్తూ పాత బస్టాండ్ ముందు మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ఈ కార్యక్రమంలో పాల్గొని మోడీ నిరంకుశ పాలనను బిజెపి గుండాల ఆగడాలను రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీచెన్నారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,పుచ్చకాయల వీరభద్రం యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,లింగాల రవి కుమార్,బచ్చలకూరి నాగరాజు,కందుకూరి వెంకట నారాయణ, వేల్పుల మురళీ, పమ్మి అశోక్,చింతపల్లి రామయ్య, ఆరెంపుల రవి,లక్ష్మీనారాయణ , కాళంగి కనకరాజు, పేరం యశ్వంత్, బెజ్జం గంగాధర్, గజ్జి సూర్యనారాయణ జిల్లా లోని అన్ని మండలాల ఎస్ సి సెల్ అధ్యక్షులు, జిల్లా ఎస్ సి సెల్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోమట్లగూడెంలో సొసైటీ సేల్ పాయింట్ ప్రారంభం



**కారేపల్లి, సెప్టెంబర్ 10,ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో బుధవారం కోమట్లగూడెం గ్రామంలో సేల్ పాయింట్ ప్రారంభించారు. రైతులకు యూరియా ఇబ్బందులు తొలగించటానికి కోమట్లగూడెంలో సేల్ పాయింట్ను ఏర్పాటు చేశారు. సేల్ పాయింట్ను సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సీఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపీ, ఏవో బీ.అశోక్కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు కోమట్లగూడెం ఎరువుల విక్రయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియా డిమాండ్ను అధికమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. సింగరేణి మండలంలో మరిన్ని సేల్ పాయింట్ల ఏర్పాటుకు ప్రతిపాధించించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, సీఈవో బల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలో పడి చిన్నారి మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్10(ప్రజా జ్యోతి ):** ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధి లోని సత్యం పేట గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి పంచాయతీ పరిధిలోని సత్యం పేట గ్రామంలో సోయం శివ – సంధ్యారాణి దంపతుల కుమార్తె మోక్ష దుర్గ(01)ఏడాది వయసు గల చిన్నారి,ఇంటి ఆవరణంలో ఉన్న ఇంకుడు గుంత పై మూత లేకపోవడంతో మంగళవారం సాయంత్రం చిన్నారి నడుచుకుంటూ వెళ్లి ఇంకుడు గుంతలో పడిపోయింది.కుటుంబ సభ్యులు గమనించక పోవడంతో కొద్దిసేపటికి మృతి చెందింది. విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సత్యం పేటకు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు ఓదార్చి చిన్నారి మోక్ష దుర్గ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సోయం శివ సంధ్యారాణికి మొదటి సంతానం బాబు, జన్మించగా రెండో సంతానం మోక్షదుర్గ, చిన్నారి మోక్ష దుర్గ మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చాకలి ఐలమ్మ కు ఘన నివాళి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఖమ్మం నగరం గాంధీ చౌక్ ఏరియాలోని రజక వీధిలో జరిగింది. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి తిలక్ తో పాటు, రజక సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ తెలంగాణలో వెట్టిచాకిరి, దొరల పెత్తనంపై ధైర్యంగా పోరాడిన మొదటి మహిళల్లో చాకలి ఐలమ్మ ఒకరన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ప్రకటించిన విషయాన్ని తిలక్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడపు నాగరాజు, రజక సంఘ నాయకులు దుగ్గి మూర్తి, ఏనుగంటి శంకర్, ధనకొండ శ్రీనివాస్, గంధం కోటేశ్వరరావు, మామిడాల శ్రీనివాస్, పిల్లుట్ల వెంకన్న, తాళ్లూరి వెంకన్న, ధనకొండ సత్యనారాయణ, మామిడాల ఉపేందర్ , 46వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు,తుపాకుల నాగేశ్వరరావు,గరిడేపల్లి రాజేష్,మహిళా నాయకులు పిల్లుట్ల సీత,మామిడాల నాగమణి,సట్టు భారతి, అలవాల ఉష తదితరులు పాల్గొన్నారు.